సచివాలయాల్లో కమిషనర్ తనిఖీలు

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య 13, 15వ వార్డు సచివాలయాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును సమీక్షించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్పందన రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేసి విధులకు హాజరుకాని సిబ్బందికి ఆబ్సెంట్ వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది మూమెంట్ రిజిస్టర్‌ను సరిగా అప్డేట్ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా సచివాలయ సిబ్బంది యూనిఫాం ధరించాలని, విధుల నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో మూమెంట్ రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గంటా కృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇక ఏరులై పారనున్న మద్యం..!

లాటరీలో షాపులు పొందిన లబ్ధిదారుల కేరింతలు

ప్రశాంతంగా ముగిసిన మద్యం షాపుల లాటరీ ప్రక్రియ

ప్రక్రియను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నాగరాణి

ఆశ, నిరాశల నడుమ ఉత్కంఠభరితంగా సాగిన లాటరీ

16 నుంచి జిల్లాలో 175 ప్రయివేటు మద్యం షాపులు ప్రారంభం

5627 దరఖాస్తుదారుల నుంచి రూ.112.54 కోట్ల ఆదాయం

ఆరో వంతు లైసెన్స్ ఫీజు ద్వారా మరో రూ.19.20 కోట్లు

ప్రజాశక్తి - భీమవరం/కాళ్ల

జిల్లావ్యాప్తంగా ఈ నెల 16 నుంచి ప్రయివేటు మద్యం ఏరులై పారనుంది. మద్యంబాబులకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందుబాటులోకి రానుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహించిన సంగతి తెలిసిందే. టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నూతన మద్యం పాలసీ అమలుకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా జిల్లాలో 175 ప్రయివేటు మద్యం దుకాణాలకు సుమారు 5,627 దరఖాస్తులు వచ్చాయి. మద్యం దుకాణాల కేటాయింపునకు పెదఅమిరంలోని నిర్మలా ఫంక్షన్ హాల్‌లో సోమవారం లాటరీ ప్రక్రియ నిర్వహించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభించారు. అయితే దరఖాస్తుదారులు ఉదయం ఆరు గంటలకే నిర్మల ఫంక్షన్ హాలుకు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. స్థానిక ఫంక్షన్ హాలు ఆర్చ్ వద్ద ఒక చెక్‌పోస్టును, హాలు సమీపాన మరో చెక్‌పోస్టును అధికారులు ఏర్పాటు చేశారు. దరఖాస్తుదారులు అప్లికేషన్ ఫారం, ఎంట్రీ లేదా గేట్ పాస్ తీసుకొస్తేనే హాల్లోకి అనుమతించారు. ఒకవేళ దరఖాస్తుదారుడు హాజరుకాని పక్షంలో వారి స్థానంలో వేరొకరు హాజరైతే పాన్‌కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ కార్డు, రేషన్‌కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్‌గాని ఏదోకటి నకలు తీసుకుని అనుమతించారు. ఏదైనా గుర్తింపు కార్డు ఉంటేనే లోపలికి అనుమతించారు. లేనిపక్షంలో అక్కడ నుంచి వెనుదిరిగి పంపించి వేశారు. ఈ నేపథ్యంలో అనేకమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే వేలాది మంది దరఖాస్తుదారులు వందలాది వాహనాల్లో రావడంతో జువ్వలపాలెం రహదారిలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దారి పొడవునా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ లాటరీ ప్రక్రియలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రభుకుమార్, జిల్లా అడిషనల్ ఎస్‌పి వి.భీమారావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్‌ఎస్.కుమరేశ్వరన్, డిపో మేనేజర్ రంగారెడ్డి, భీమవరం, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒలు కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వై.భవానిశంకరి, డిఎస్‌పి ఆర్‌జి.జయసూర్య, ఎక్సైజ్ శాఖాధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

లాటరీ తీస్తున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

ఉత్కంఠభరితంగా సాగిన లాటరీ ప్రక్రియ

మద్యం షాపుల లాటరీ ప్రక్రియ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ఉదయం 8 గంటలకే లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. ప్రతి గెజిట్ నెంబర్ పరిధిలో ఒక షాపునకు మూడు నెంబర్లు చొప్పున లాటరీ తీశారు. మొదటిగా వచ్చిన నంబర్ దరఖాస్తుదారుడిని విజేతగా ప్రకటించి మిగిలిన రెండు, మూడు నెంబర్ల దరఖాస్తుదారులను రిజర్వుగా ప్రకటించారు. అనుక్షణం టెన్షన్ వాతావరణంలో ప్రక్రియ సాగింది. లాటరీలో షాపు దక్కిన దరఖాస్తుదారులు ఆనందంలో మునిగి తేలారు. షాపు దక్కని దరఖాస్తుదారులు నిరాశతో వెనుదిరిగారు. లాటరీ ప్రక్రియలో మహిళలు కూడా అత్యధిక శాతంలో పాల్గొన్నారు. 175 మద్యం దుకాణాల లాటరీలను జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా తీశారు. మధ్యాహ్నం 1.50 గంటలకు లాటరీ ప్రక్రియ ముగిసింది. ఉదయం ఆకివీడు స్టేషన్ పరిధిలో మద్యం షాపులకు లాటరీ తీయగా, చివరిగా తణుకు స్టేషన్ పరిధిలో మద్యం షాపుల లాటరీ ప్రక్రియతో ముగిసింది.

డబ్బును జమ చేస్తున్న లబ్ధిదారుడు

రూ.131.84 కోట్ల ఆదాయం

జిల్లాలో 175 మద్యం షాపులకు రూ.131 కోట్ల 89 లక్షలు ఆదాయం లభించింది. 5627 దరఖాస్తుల రూపంలో ఒక్కో దరఖాస్తుకు రూ.రెండు లక్షలు చొప్పున రూ.112 కోట్ల 54 లక్షలు ఆదాయం లభించింది. అలాగే లాటరీ పద్ధతి ద్వారా కేటాయించిన 175 మద్యం షాపులకు లైసెన్సు ఫీజు రూపంలో మొదటి వంతుగా రూ.19.20 కోట్ల ఆదాయం లభించింది. ఎస్‌బిఐ ఆధ్వర్యాన కౌంటర్ ఏర్పాటుతో షాపు దక్కిన లబ్ధిదారులు నగదు రూపేణా లేదా ఆన్‌లైన్ పద్ధతిలో సొమ్ము చెల్లించారు.

మామాఅల్లుళ్లకు జాక్‌పాట్

మద్యం షాపుల లాటరీలో మేనమామ చిక్కాల జగదీష్ ప్రసాద్, మేనల్లుడు చరణ్‌కు జాక్‌పాట్ తగిలింది. వీరిరువురు మరి కొంతమంది కలిసి ఆకివీడు స్టేషన్ పరిధిలో మద్యం షాపులకు 150 దరఖాస్తులు చేశారు. దీనిలో భాగంగా నిర్వహించిన లాటరీలో మూడు షాపులు జగదీష్ ప్రసాద్‌కు, మరో ఐదు షాపులు చరణ్‌కు దక్కాయి. ఈ నేపథ్యంలో అక్కడున్నవారంతా అవాక్కయ్యారు. లాటరీ తీసిన జిల్లా కలెక్టర్ నాగరాణి సైతం ఆశ్చర్యం వ్యక్తం చేసి అధికారులను షాపుల కేటాయింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే మామా అల్లుళ్లకు పెద్దసంఖ్యలో దుకాణాలు దక్కడం చర్చనీయాంశమైంది.

సిండికేట్ మాయాజాలం

మద్యం సిండికేట్ మాయాజాలంలో పడి కొంతమంది ఉక్కిరిబిక్కిరి అయినప్పటికీ మరికొంతమందికి సిండికేట్ బాగానే కలిసొచ్చింది. మద్యం నూతన పాలసీకి నోటిఫికేషన్ జారీ చేసి గెజిట్ విడుదల చేసిన వెంటనే జిల్లాలో మద్యం సిండికేట్ ఏర్పాటైంది. వీరంతా మాట కలుపుకుని జిల్లావ్యాప్తంగా ఉన్న మద్యం షాపులకు వేలకు వేలు దరఖాస్తులు చేశారు. కొన్ని సిండికేట్లు పార్టీలవారీగా, మరికొన్ని సిండికేట్లు అన్ని పార్టీలూ కలిపి, ఇంకొన్ని సిండికేట్లు కులాలవారీగా ఏర్పడ్డాయి. అయితే లాటరీలో కొన్ని సిండికేట్లకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. ఒక పెద్ద సిండికేట్ 600 దరఖాస్తులు చేసింది. షాపునకు రెండు లక్షల చొప్పున రూ.12 కోట్లు రుసుము ప్రభుత్వానికి చెల్లించింది. అయితే వీరికి కేవలం ఏడు మద్యం షాపులు మాత్రమే లాటరీలో దక్కాయి. అలాగే మరో సిండికేట్ 340 దరఖాస్తులు చేయగా 14 మద్యం షాపులు, మరో సిండికేట్ 64 దరఖాస్తులకుగాను కేవలం నాలుగు షాపులు మాత్రమే దక్కాయి. ఇలా సిండికేట్లు అంతా దరఖాస్తులకు కోట్లలో వెచ్చిస్తే కేవలం నామమాత్రంగానే షాపులు దక్కడంతో నిరాశ చెందారు. అయితే ఇదే సిండికేట్లలో కలిసొచ్చిన వారు మాత్రం మంచి జోష్‌లో ఉన్నారు.

పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

కూటమి ప్రభుత్వంతోనే గ్రామ స్వరాజ్యం

మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

రానున్న కాలంలో పల్లెసీమల రూపురేఖలు మారబోతున్నాయని, జాతిపిత బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రెండు అతి చిన్న గ్రామాలకు ఒక్క రోజులో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమన్నారు. మండలంలోని సగంచెరువు, గోరింటాడ గ్రామాల నుండి పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలను మంత్రి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే పల్లె పండుగలో రూ.4500 కోట్లతో 30 వేల పనులు చేపడుతున్నామన్నారు. గ్రామగ్రామాన మూడు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు సంక్రాంతిలోపు పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులను భిక్షాటన చేసేలా చేస్తే నేటి ప్రభుత్వం పంచాయతీల ఆర్థిక పరిపుష్టిని పెంచి పాలకవర్గాన్ని గౌరవంగా తలెత్తుకునేలా చేస్తున్నామన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి గ్రామాలకు మహర్దశ తీసుకొస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇలు పి.శ్రీనివాసరావు, కలవకొలను దుర్గా రామస్వామి, డిప్యూటీ తహశీల్దార్ జి.నరేష్‌కుమార్, ఇఒపిఆర్‌డి టి.మూర్తిబాబు, ఎఇలు వర్ధనపు శ్యాంబాబు, వివి.రమణ, గ్రామ సర్పంచులు మండెల పావని, కడలి నాగమణి, ఎంపిటిసి సభ్యురాలు మామిడిశెట్టి లలితకుమారి, కోడి విజయభాస్కర్, కోడి విజయలక్ష్మి, పాముల రజనీకుమార్, పెన్మెత్స రామభద్రిరాజు, రుద్రరాజు సూర్యనారాయణరాజు, పొట్నూరి శ్రీనివాసరావు, పీతల శ్రీనివాసు, ఇంటి శ్రీరాములు, నెక్కంటి ఆదినారాయణ, మండెల త్రిమూర్తులు, మండెల పురుషోత్తం, కందిబోయిన సుబ్రహ్మణ్యం, అందే కోటివీరభద్రం, మల్లుల రవీంద్రకుమార్, పంపన రాంబాబు, శీలం అశోక్, మోసిగంటి ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

పలు చోట్ల వర్షం.. గాలులు

ప్రజాశక్తి - మొగల్తూరు

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా సోమవారం తెల్లవారుజాము నుంచి మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై ఉన్న గుంతల్లో వర్షపు నీరు నిలిచి చిన్నపాటి చెరువులను తలపించాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. మొగల్తూరు నుండి కోట మీదుగా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసమైంది. మండల కేంద్రం మొగల్తూరులోని హైస్కూలు, శివాలయం, ముక్కువారి వీధి, వెలిది వారి వీధి తదితర ప్రాంతాల్లో వర్షపనీరు నిలిచిపోయింది.

మొగల్తూరు : రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

నరసాపురం: నరసాపురం వశిష్ట గోదావరిపై నల్లటి కారు మేఘాలు కమ్మేశాయి. చల్లని గాలులు వీయడంతో ప్రకృతి ప్రియులు గోదావరి అందాలను తిలకిస్తూ సేదతీరారు. ఇటు అల్పపీడనం కారణంగా ఉదయం నుంచి నరసాపురం పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. చేపల వేట నిషేధించడంతో బోట్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

నరసాపురం మండలం సీతారామపురం సౌత్ గ్రామంలో రామన్నపాలెం కాలువ గట్టున ఉన్న రెండు సరుగుడు చెట్లు సోమవారం సాయంత్రం నేలకొరిగాయి. సీతారామపురం నుండి పేరుపాలెం వెళ్లే ఆర్అండ్‌బి రహదారిపై ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఇరిగేషన్ అధికారులు చెట్లను తొలగింపు చేపట్టారు.

ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు తక్షణమే విడుదల చేయాలి

ప్రజాశక్తి - ఆచంట

అధిక వర్షాలు, వరదలు వల్ల ముంపునకు గురైన పంట పొలాలకు గత నాలుగు సంవత్సరాలుగా ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు ఇవ్వడం లేదని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఇందుకూరి సూర్యనారాయణరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వల్లూరులో రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరాజు మాట్లాడుతూ వల్లూరు సొసైటీలో 850 మంది రైతులు తమ పొలం దస్తావేజులు పెట్టి అప్పు తీసుకున్నారన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి ఇన్సూరెన్స్ క్లెయిములు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధిక వర్షాలతో మండలంలో మురుగు కారణంగా పంట పొలాలు దెబ్బతిన్నాయని, కనీసం ఎకరాకు 20 బస్తాలు కూడా పండని పరిస్థితుల్లో రైతులు ఉన్నారని అన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేక, పెట్టుబడులు పెట్టలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆయన వాపోయారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని అప్పులను రద్దు చేసి కొత్త అప్పులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి, ఎంఎల్ఎ పితాని సత్యనారాయణకు వినతిపత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తాడికొండ సుబ్బారావు, నారిన పాపారావు, చిట్టూరి సత్యనారాయణ, గుడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న రైతులు

కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

ఎంఎల్ఎ అంజిబాబు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బ్యాంక్ కాలనీలోని శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో మ్యాక్సీ విజన్(?) వహిజాయ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి, గన్నాబత్తుల తులసమ్మ పెదతాత కళ్యాణ మండపం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సరైన చికిత్స చేయించుకోవాలన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, అందొచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు కాగిత వీరమహంకాళిరావు, మెంటే పార్థసారధి మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్నవారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స కూడా అందిస్తున్నారని, కళ్లద్దాలను కూడా అందిస్తున్నారని చెప్పారు. అనంతరం 200 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రామాయణం రమేష్‌బాబు, కె.శ్రీరాములు, చెరుకువాడ రంగసాయి, సమతం సత్యనారాయణ, బండి సత్యనారాయణ, కారుమూరి సత్యనారాయణమూర్తి, ఆకుల కృష్ణ పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

డిఆర్ఒ ఉదయభాస్కరరావు

ప్రజాశక్తి - భీమవరం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) వినతుల సమస్యలు పరిష్కరించాలని డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సివిల్ సప్లయిస్ డిఎం టి.శివరామప్రసాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 144 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ ఉదయభాస్కరరావు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి, రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని, తదుపరి నాణ్యమైన రీతిలో పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారు సంతృప్తి చెందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల నుంచి సమస్యలు వింటున్న డిఆర్ఒ ఉదయ భాస్కరరావు

హెల్త్ సెక్రటరీలను వైద్యఆరోగ్య శాఖకు బదలాయించాలి

డిఆర్ఒకు వినతి

ప్రజాశక్తి - భీమవరం

గ్రామ, వార్డు హెల్త్ సెక్రటరీలను వైద్యఆరోగ్య శాఖకు బదలాయించాలని ఎపి యునైటెడ్ విలేజ్ అండ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక కలెక్టరేట్లో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి, మెడికల్ అండ్ హెల్త్ జిల్లా సూపరింటెండెంట్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నేతలు అందజేసి సమస్యలు వివరించారు. సీనియార్టీ లిస్టు తయారు చేసి ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. జిఒ 152, 101, 115లను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఎఫ్ఆర్ఎస్ యాప్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సౌకర్యాన్ని మెరుగుపర్చాలని, మెటర్నిటీ లీవ్ అప్లయి చేసిన తేదీ నుండి అమలు చేయాలని, యూనిఫామ్ అలవెన్స్ సౌకర్యాన్ని ఆరోగ్య కార్యదర్శి అమలు చేయాలని, గతంలో ఇచ్చిన జిఒలను మెడికల్ అండ్ హెల్త్ విభాగంలో ఉన్న వార్డు హెల్త్ సెక్రటరీలకు అందరికీ సక్రమంగా అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని డిఆర్ఒ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.భాగ్యలక్ష్మి, టి.సరళప్రకాష్, పి.నాగమణి, ఎం.సుధారాణి, ఎస్.భారతి, డి.ఆదిలక్ష్మి, ఎన్.అరుణకుమారి, కె.జ్యోతి, డి.శశికళ, కె.రోజా పాల్గొన్నారు.

మెడికల్ అండ్ హెల్త్ సూపరింటెండెంట్‌కు సమస్యలు విన్నవిస్తున్న దృశ్యం

మద్యం 'జాతర'..!

ఏలూరు జిల్లాలో అట్టహాసంగా మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, అర్బన్

మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ సోమవారం జాతరలా సాగింది. వేలాది మంది దరఖాస్తుదారులు, రోడ్డు పొడవునా కార్లు, భారీ పోలీస్ బందోబస్తు, స్క్రీన్ల ఏర్పాటు, డబ్బు లెక్కింపునకు కౌంటింగ్ మిషన్లతో అట్టహాసంగా ప్రక్రియ నడిచింది. ఉదయం ఎనిమిది గంటలకు ఏలూరు మినీ బైపాస్ రోడ్డులోని చలసాని గార్డెన్స్‌లో కలెక్టర్ వెట్రిసెల్వి మద్యం షాపుల లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 144 మద్యం దుకాణాలకు ఈ నెల 12తో దరఖాస్తుల స్వీకరణ ముగిసేసరికి మొత్తం 5,499 దరఖాస్తులు వచ్చాయి. సరాసరిన 144 దుకాణాలకు 38 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారుల నుంచి నాన్ రిఫండబుల్ ఫండ్ కింద ప్రభుత్వానికి రూ.109.98 కోట్లు ఆదాయం సమకూరింది. 14వ తేదీ సోమవారం లాటరీ ప్రక్రియ నిర్వహించి 144 మద్యం దుకాణాలను లైసెన్స్‌దారులకు అప్పగించారు. ప్రతి దుకాణానికి దాఖలైన దరఖాస్తులకు నెంబర్లు కేటాయించారు. ఆయా దుకాణాల లాటరీ ప్రక్రియ నిర్వహించేటప్పుడు అంతేసంఖ్య నెంబర్లు గల కాయిన్లు డబ్బాలో వేసి లాటరీ తీశారు. ఏ నెంబర్ కాయిన్ వస్తే ఆ నెంబర్ కేటాయించిన దరఖాస్తుదారునికి దుకాణం దక్కినట్లుగా ప్రకటించారు. దుకాణం దక్కించుకున్న వ్యక్తులు రిజిస్టర్‌లో సంతకం చేసి, ఆ తర్వాత చలానా తీసుకుని మొత్తం లైసెన్స్ ఫీజులో ఆరో వంతు చెల్లించారు. రూ.65 లక్షల లైసెన్స్ ఫీజు ఉన్న దుకాణాలను దక్కించుకున్నవారు మొదటి విడత లైసెన్స్ ఫీజు కింద రూ.10.83 లక్షలు, రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు గల దుకాణం దక్కించుకున్న వారు లైసెన్స్ ఫీజు కింద రూ.9.16 లక్షలు చెల్లించారు. తొలివిడతగా లైసెన్స్ ఫీజు కింద మొత్తం రూ.15.21 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. లైసెన్స్ ఫీజును నగదు రూపంలోనూ, ఎస్‌బిఐ చెక్కుల రూపంలోనూ స్వీకరించారు.

లాటరీ తీసిన ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ నాయకర్, కలెక్టర్

గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి : కలెక్టర్

ప్రజాశక్తి – నరసాపురం

గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ నాగరాణి అన్నారు. సోమవారం మండలంలోని మర్రితిప్ప గ్రామంలో రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డును నాయకర్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ద్వారా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం పెద్దఎత్తున ఎన్ఆర్ఇజిఎస్ పనులను మంజూరు చేసిందన్నారు. ఎంఎల్ఎ నాయకర్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఈ నిధులతో పనులు చేపడతామన్నారు. ప్రతి వీధికీ రోడ్డు, కుళాయి వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డిఇ సత్యనారాయణ, ఎఎ నాగేశ్వరరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం రూరల్

అర్హులందరికీ వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సిపిఎం తాడేపల్లిగూడెం మండల కమిటీ సమావేశం కండెల్లి సోమరాజు అధ్యక్షతన ఐటుకలగుంట గ్రామంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు సోమరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు మాసాలు పూర్తి కావస్తోందని, పాత పింఛనుదారులకు రూ.4,000 ఇస్తున్నారు గానీ 2024 జనవరికి 60 సంవత్సరాలు పూర్తయిన వారు జనవరిలో అప్లికేషన్ పెట్టుకున్నా ఇప్పటివరకూ వారికి పింఛన్లు మంజూరుకాలేదని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసింది. మండల కన్వీనర్ పాలపూరి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తక్షణం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్.నాగేశ్వరరావు, పి.జయమ్మ, పూరెల్ల సుబ్బారావు పాల్గొన్నారు.

కోమటిగుంటలో అన్నదానం

ప్రజాశక్తి – కాళ్ల

కోమటిగుంట గ్రామంలో దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అఖండ అన్న సమారాధన సోమవారం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి యాత్రికులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యలమంచిలి వెంకటరమణ, యలమంచిలి రామాంజనేయులు, బోణం శివకుమార్, ఆలయ కమిటీ సభ్యులు గుర్రం వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

మొగల్తూరు: మొగల్తూరులోని వడయార్‌పేటలో సోమవారం అన్న సమారాధన చేశారు. 19 సంవత్సరాల నుంచి వడయార్ పేటలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని భారీ అన్న సమారాధన చేశారు. అన్న సమారాధనలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఘనంగా గ్రంధి పుట్టినరోజు

ప్రజాశక్తి – భీమవరం టౌన్

మాజీ ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైసిపి పట్టణ మాజీ అధ్యక్షులు కోడే యుగంధర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వా సుపత్రిలో ఉన్న సుమా రు వంద మంది రోగులకు, బాలింతలకు పాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడారు. అలాగే గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సద్గుణరావు కుటుంబానికి పూర్వవిద్యార్థుల పరామర్శ

ప్రజాశక్తి – కాళ్ల

ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు దొండపాటి సద్గుణరావు ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు సోమవారం పూర్వవిద్యార్థులు సద్గుణరావు స్వగ్రామం బొండాడ గ్రామం చినపేట వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి సంతాపం తెలిపారు. విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు, సమాజంలోని వివక్ష, అసమానతలు రూపుమాపాలని కోరుకున్న మహోన్నతవ్యక్తి అని తెలిపారు. ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడిగా నాలుగు దశాబ్దాల పైబడి విద్యారంగంలో ఆయన సేవలందించారు.

వెంకాయమ్మ మృతికి సంతాపం

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

పెదతాడేపల్లి సర్పంచి పోతుల అన్నవరం మాతృమూర్తి పోతుల వెంకాయమ్మ మృతి పట్ల వైసిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు వడ్డీ రఘురామ్ నాయుడు సంతాపం తెలిపారు. వెంకాయమ్మ చిత్రపటానికి నివాళులర్పించి సర్పంచి పోతుల అన్నవరాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపిపి పి.శేషులత, మాజీ కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, సర్పంచులు పాల్గొన్నారు.

వర్షంతో వివాహాలకు ఆటంకం

ప్రజాశక్తి – పాలకొల్లు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో పాలకొల్లులో సోమవారం అడపాదడపా వర్షం పడుతూనే ఉంది. దీంతో రోడ్లు చిందరవందరగా మారాయి. పలుమార్లు వర్షం పడుతు తగ్గుతూ ప్రజలను ఏడిపించింది. దీంతో వివాహ వేడుకలు చేసుకునే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 12న వివాహమైనవారు తరువాత కార్యక్రమాలకు, ఈ నెల 16న పెద్ద ముహూర్తం కావడంతో ముందు, తరువాత కార్యక్రమాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

'శశి'లో పిసిబిపై వర్క్‌షాప్

తాడేపల్లిగూడెం: శశి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు (పిసిబి)పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులు ప్రోటీఎస్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి పిసిబి డిజైన్‌లో సర్క్యూట్స్ రూపొందించడంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఐటి సిఇఒ సూర్యత్రినాధ్ మాట్లాడుతూ విద్యార్థులకు నేటి టెక్నాలజీ ప్రాథమికాలు, వినియోగాన్ని వివరించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో, రియల్ వరల్డ్ అప్లికేషన్‌లో విజ్ఞానం పెంచడంలో ఎంతో దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ జి.నవీన్‌కిషోర్, కోఆర్డినేటర్ ఎస్ఎన్‌విపి రవితేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

16న గణపవరంలో 'పల్లె పండుగ'

గణపవరం: ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ గ్రామాల్లో జరిగే పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా 16న గణపవరం పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఆర్.బేబీశ్రీలక్ష్మి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా గణపవరంలో రూ.65 వేల నిధులతో సీసీ రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు శంకుస్థాపనలు చేస్తారని చెప్పారు. మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి దశలవారీగా పనులు పూర్తిచేయడానికి పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

పల్లె పండుగ కార్యక్రమంలో ఎంఎల్ఎలు



ఆచంట : ప్రజల సమస్యలు వింటున్న ఎంఎల్ఎ పితాని

ప్రజాశక్తి – ఆచంట

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఆచంట పంచాయతీ పరిధి పోర కాలనీ, నటరాజ థియేటర్ కాలనీ, మానేపాలెంవారి కాలనీ, బొంతు వారి పాలెం కాలనీల్లో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.కోటి 90 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఎ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పితాని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రహదారులు డ్రెయినేజీలను పట్టించుకోకపోవడంతో అధ్వాన్నంగా మారాయన్నారు. దీంతో వర్షపు నీరు ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో ఆయా కాలనీవాసులు పలు ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలనే ఆలోచనతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీరు, విద్యుత్, శ్మశాన వాటిక వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోట సరోజిని, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కాళ్ల : సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. తొలుత జక్కరం, పెదఅమిరం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కరం, పెదఅమిరం గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎంఎల్ఎ శంకుస్థాపన చేసి మాట్లాడారు. సంక్రాంతి నాటికి సిమెంట్ రోడ్లు, సిమెంట్ డ్రెయినేజ్ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.స్వాతి, ఇఒ ఆర్‌డి.భాస్కరరావు, గ్రామ సర్పంచి దొక్కు సోమేశ్వరరావు, ఉపసర్పంచి జవ్వాది కిషోర్ పాల్గొన్నారు.

వీరవాసరం : పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సోమవారం శ్రీకారం చుట్టారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండలానికి రూ.2.62 కోట్లు కేటాయించారు. ఎంఎల్ఎ కొణితివాడ, ఉత్తరపాలెం, కొత్తపూసలమర్రు, నవుడూరులో పలు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, వీరవల్లి చంద్రశేఖర్, యరక రాజు చినబాబు, సర్పంచులు పాల్గొన్నారు.

పెంటపాడు : పల్లెపోరులో భాగంగా ఊరూరా తిరిగి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని శాసన సభ్యునిగా ఎన్నికైన అనంతరం పల్లె పండుగ పేరుతో ఏర్పాటు చేసిన గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెంటపాడు, ఆకుతీగపాడు గ్రామాల్లో పల్లెపండుగ గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీలకు అతీతంగా పల్లెల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. అనంతరం పెంటపాడులో సుమారు రూ.25 లక్షలతో పలు డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అలాగే నూతనంగా నిర్మించిన రెండు కాలువ రేవులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏడిద శ్రీనివాస్, ఎండిఒ సిహెచ్.బాలాజీ వెంకటరమణ, ఎంపిపి దాసరి హైమావతి, సర్పంచి తాడేపల్లి సూర్యకళ పాల్గొన్నారు.

పెనుమంట్ర : కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో రోడ్లు, డ్రెయినేజీలు వంటి మౌలిక సదుపాయాల కల్పనతో ప్రగతి కళ సంతరించుకోనున్నాయని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని మాముడూరులో చిట్టిమట్లగరువు, గరువు గ్రామాల్లో గ్రామ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా రూ.39 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ కనీస వసతులు కల్పించడానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా వంద రోజులు పని కల్పిస్తూ సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, బిటి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గూడూరి దేవేంద్రుడు, వైస్ ఎంపిపి వాసంశెట్టి కిరణ్, టిడిపి నాయకులు పాలా సముద్రం, గూడూరి మురళి, చిటికెన తాతారావు, కర్రి సుబ్బారెడ్డి, సత్తి సత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

సిపిఎం శాఖా మహాసభలో తీర్మానం

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించడాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. తాడేపల్లిగూడెం సిపిఎం అపరాల మార్కెట్ శాఖా 8వ మహాసభ సోమవారం స్థానిక సీతారాంపేట చుక్కా అప్పలస్వామి భవనంలో గొన్నాబత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభకు సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను హాజరయ్యారు. మూడేళ్లలో పార్టీగా నిర్వహించిన కార్యక్రమాలను నివేదిక రూపంలో కార్యదర్శి పోతు శ్రీనివాసు ప్రవేశపెట్టగా నివేదికను శాఖా సభ్యులు చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు పార్టీ సభ్యులందరూ రాజకీయంగా ఎదగాలన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. మహాసభలో శాఖా సభ్యులు పలు తీర్మానాలు చేశారు. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు సరఫరాపై, ఆస్తిపన్ను, నీటి పన్నుపై ఆందోళనలు చేయాలని, ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని తీర్మానాలను ప్రవేశపెట్టారు. నూతన శాఖ కార్యదర్శిగా తిరిగి పోతు శ్రీనివాసు ఎన్నికయ్యారు. ఈ మహాసభకు పట్టణ నాయకులు జవ్వాది శ్రీను, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, అపరాలు మార్కెట్ శాఖా సభ్యులు పాల్గొన్నారు.

పెనుమంట్ర: పెనుమంట్ర రజకపేటలో ఉన్న పంట బోదెను ఆధునికీకరించి రైతాంగాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆకుల హరేరామ్ తెలిపారు. ఆదివారం పెనుమంట్ర సిపిఎం గ్రామ శాఖా మహాసభ మంగం సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ప్రారంభ సూచకగా పార్టీ సీనియర్ నాయకులు కేతా వెంకట్రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మూడేళ్లలో మృతి చెందిన పార్టీ సభ్యులకు నివాళులర్పించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆకుల హరేరామ్ మాట్లాడారు. పాలకుల విధానాల వల్ల చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెద్ద చెరువు గట్టు, రాజీవ్‌కాలనీలో, ఎస్‌సి పేటకు ఆనుకుని ఇచ్చిన కొత్త కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ, వీధిలైట్లు, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. సూర్యారావుపేటలో కాలువ రేవు సమస్యను పరిష్కరించాలన్నారు. తదితర సమస్యలపై జంప రామాంజనేయులు పెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాఖా కార్యదర్శిగా తిరిగి బత్తుల విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కార్యదర్శి కె.సుబ్బరాజు, ఎన్.కాంతారావు, బొమ్మిడి ప్రభుదాసు, కుడిపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గణపవరం : అప్పన్నపేట గ్రామంలో తాగునీటి చెరువు కోసం స్థల సేకరణ చేసి చెరువు తవ్విస్తానని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఎం అప్పన్నపేట గ్రామ 13వ మహాసభ డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక సుందరయ్య కాలనీలో జరిగిన మహాసభకు పి.గోవిందు అధ్యక్షత వహించారు. పార్టీ జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ, మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి మాట్లాడారు. గ్రామంలో రెండు ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, అయితే స్థలాల్లోకి వెళ్లడానికి దారి ఏర్పాటు చేయకపోవడం వల్ల లబ్ధిదారులకు ఉపయోగపడకుండా పోయిందని తెలిపారు. వెంటనే దారి ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నూతన కార్యదర్శిగా బసవ ఎర్రినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జోగి సత్యనారాయణ పాల్గొన్నారు.

జల్లికాకినాడలో ప్రజలకు ఫిల్టర్ చేసిన నీటిని అందించాలని సిపిఎం గ్రామ శాఖ ఎనిమిదో మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సభకు పివిఆర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. పార్టీ పతాకాన్ని కేతా శ్రీను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ, మండల కార్యదర్శి పి.నరశింహమూర్తి మాట్లాడారు. నివేదికను సోడదాసి సంజీవరావు ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం నూతన శాఖా కార్యదర్శిగా కేతా శ్రీనివాసును మహాసభ ఎన్నుకుంది.

నిర్దేశిత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి – నరసాపురం

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్‌డిఒ దాసి రాజు ఆదేశించారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 20 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఆర్‌డిఒ దాసి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫిర్యాదుదారుల అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే అర్జీదారుడని పిలిపించుకుని సమస్య రిపీట్ కాకుండా పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల డివిజన్ మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో గృహ సముదాయాల పరిశీలన

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం ఎల్.అగ్రహారం వద్ద గల టిడ్కో గృహ సముదాయ ఆవరణాలను సోమవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు శానిటరీ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ సిబ్బందికి తుప్పలు, శానిటేషన్ పనులపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. తుపాను నేపథ్యంలో తాడేపల్లిగూడెం, పురపాలక సంఘం వద్ద 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సమస్యలను కంట్రోల్ రూమ్ నంబరు 08818-224188కు ఫోన్‌చేసి తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నిత్యావసరాల ధరలను అదుపు చేయండి

ప్రజాశక్తి – ఉండి

రోజురోజుకూ పెరిగిపోతున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపుచేయాలని యండగండి వినియోగదారుల సంఘం కార్యదర్శి పివిఎస్ గోపాలకృష్ణంరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పెరిగిపోతున్న నిత్యావసర సరుకుల ధరలు అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని తెలిపారు. అధికారంలోకి వస్తే చౌక డిపోల ద్వారా తొమ్మిది రకాల సరుకులు తక్కువ ధరకే ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. పండుగల వేళ నిరుపేదల నడ్డి విరిచేలా వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రతి గ్రామంలోనూ చౌక డిపోల ద్వారా వంట నూనెలను వెంటనే సబ్సిడీపై విక్రయించేలా చర్యలు చేపట్టాలని ఆయన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిను కోరుతున్నట్లు తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి – భీమవరం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజినీర్ ఎ.రఘునాథ్‌బాబు ఆదేశించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్, విశాఖపట్నం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు భీమవరం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో 9440902926 (ఎల్ఎంసి ఏలూరు), 9490610143 (భీమవరం) నంబర్లతో 24 గంటలపాటు 3 షిఫ్టుల్లో పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వర్షాల కారణంగా తెగిపడిన విద్యుత్ వైర్లను గాని, తడిసిన విద్యుత్ స్తంభాలను గాని, విద్యుత్ వైర్లపై తెగిపడిన చెట్ల కొమ్మలను గాని ప్రజలు నేరుగా తాక వద్దని విజ్ఞప్తి చేశారు. వీలైనంత వరకూ రబ్బరు చెప్పులను ధరించడం శ్రేయస్కరమన్నారు. వ్యక్తిగత భద్రత ముఖ్యమని తెలిపారు. వర్షాల కారణంగా ఏదైనా విద్యుత్ అంతరాయంతో పాటు సమస్య తలెత్తితే దగ్గరలోని విద్యుత్ సెక్షన్ ఆఫీసుకు గాని, టోల్ ఫ్రీ నంబరు 1912కు గాని కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కోరారు.

మద్యం షాపుల కేటాయింపు

తణుకు రూరల్: మండలంలో ప్రభుత్వం కేటాయించిన 5 మద్యం షాపులకు సంబంధించి లాటరీలో దక్కించుకున్న వారి వివరాలను ఎక్సైజ్ సిఐ మణికంఠరెడ్డి తెలిపారు. 171వ నంబరు షాపు యడ్లపల్లి శ్రీరామచంద్ర సోమరాజు, మెర్ల గిరిష్ (172), పెదపూడి వెంకటేశ్వరరావు (173), గంధం వెంకటేశ్వరరావు (174), ఉప్పులూరి ఝాన్సీ (175) నంబరు షాపును దక్కించుకున్నారని తెలిపారు. ఈ ఐదు మద్యం షాపులు నిబంధనలకు లోబడి తణుకు మండల పరిధిలోని 9 గ్రామాల్లో ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

CHANGE OF NAME

I, **NUKALA VIKRAM,** S/o BHASKARA RAO, Previously called NOOKALA VIKRAM date of birth 01-01-1985 resident of D.No. 11-154, Penumadham, poduru mandal, west godavari andrapradesh, have changed my surname from **NOOKALA VIKRAM** to **NUKALA VIKRAM.** (Hence forth i will be known as nukala vikram...

ప్రకటన

మహారాజశ్రీ పాలకొల్లు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 9/2024

Between:
Plaintiff: Sala Jaya Sankar
AND
Defendant: Battu Indu
TO: Battu Indu, D/o. William Cary Babu, R/o. D.No.3-38/2, 1st Floor, Yalla Vani Garuvu Panchayat, Gaggiparru Road, Palakol Rural, W.G.Dist.

పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున వాది పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు అమలు జరిపించమని కోరుతూ పిటీషను దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు మీకు పంపమని ఉత్తర్వులు జారీ చేసినందున పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.24-10-2024 సం॥రం తేదీకి వాయిదా వేసి ఉన్నారు.** కావున సదరు వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10:30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా కాని హాజరు అయ్యి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు దావా ముందు గ్రంథము జరుపబడును.

జక్కంశెట్టి వెంకటేశ్వరరావు
కోట చంటియ్య
పాలకొల్లు, న్యాయవాదులు, పాలకొల్లు.
14-10-24. సెల్: 9705547788

వేలం ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం.33/2015 ఇన్ ఓ.ఎస్.నెం.108/2002

డి. హెచ్.ఆర్: ఈదన దామోదర రావు
VS
జె.డి.ఆర్: గుత్తుల సహదేవుడు (డైడ్) వగైరా

డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు గాను జె.డి.ఆర్స్ తాలూక ఈ దిగువ తెలియపర్చిన ఆస్థిని **ది.01-11-2024వ సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట వేలం వేయబడును.** కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును.

SCHEDULE

West Godavari District, Narasapur Mandal, Narsapur Sub-Registrar.
Item No.2: Pasaladeevi Village, Terraced Building bearing D.No.10-8/1 in R.S.No.0181/5 in an extent of Ac.0-27 Cents within the following boundaries:
East: Narasapuram - Perupalem Road. ***South:*** House belongs to Mallela Pentamma and Others. ***West:*** Lands belongs to Mallela Ranga Rao and Others. ***North:*** Lands belongs to Kadali Surya Rao. With all easementary rights.

D.H.R. Value : Rs.75,000/-
Amin Value : Rs.2,00,000/-

చల్లా దానయ్య నాయుడు
నరసాపురం, అడ్వకేట్, నరసాపురం.
10-10-24. సెల్: 9441086919

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

ఓ.ఎస్.నెం. 121/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ***...వాది***

అండ్

వెలగన నాగమణి అండ్ అనదర్ ***...ప్రతివాది /ప్రతివాదులు***

సమన్స్ టు

డి-1: వెలగన నాగమణి, భర్త: సత్యనారాయణ, డో.నెం.4-402, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల అశ్వని కుమార్, తండ్రి: భాస్కరరావు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 16-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
నరసాపురం, అడ్వకేట్, నరసాపురం.
14-10-24. ఫోన్: 08814 274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

ఓ.ఎస్.నెం. 323/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ***...వాది***

అండ్

బోళ్ళ సుబ్రహ్మణ్యం అండ్ అనదర్ ***...ప్రతివాది /ప్రతివాదులు***

సమన్స్ టు

డి-1: బోళ్ళ సుబ్రహ్మణ్యం, తండ్రి: యాదవరావు, డో.నెం.3-75, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల బాలఫణి, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 16-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
నరసాపురం, అడ్వకేట్, నరసాపురం.
14-10-24. ఫోన్: 08814 274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

ఓ.ఎస్.నెం. 135/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ***...వాది***

అండ్

పితాని గాంధి అండ్ అనదర్ ***...ప్రతివాది /ప్రతివాదులు***

సమన్స్ టు

డి-1: పితాని గాంధి, తండ్రిం వెంకన్న, డో.నెం.2-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల రాము, తండ్రి: మోహనరావు, డో.నెం.4-120, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 16-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
నరసాపురం, అడ్వకేట్, నరసాపురం.
14-10-24. ఫోన్: 08814 274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

ఓ.ఎస్.నెం. 311/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ***...వాది***

అండ్

ఆరేపల్లి సుజాత అండ్ అనదర్ ***...ప్రతివాది /ప్రతివాదులు***

సమన్స్ టు

డి-1: ఆరేపల్లి సుజాత, భర్త: రంగారావు, డో.నెం.3-11/7, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: వేముల శ్రీనివాస్, తండ్రి: భాస్కరరావు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 16-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
నరసాపురం, అడ్వకేట్, నరసాపురం.
14-10-24. ఫోన్: 08814 274628

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

ఓ.ఎస్.నెం. 315/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. ***...వాది***

అండ్

ఆరేపల్లి సురేష్ అండ్ అనదర్ ***...ప్రతివాది /ప్రతివాదులు***

సమన్స్ టు

డి-1: ఆరేపల్లి సురేష్, తండ్రి: ప్రసాదరావు, డో.నెం.2-38, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
డి-2: కట్టా మురళి, తండ్రి: వెంకటేశ్వరరావు, డో.నెం.5-104, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o.అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 16-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
నరసాపురం, అడ్వకేట్, నరసాపురం.
14-10-24. ఫోన్: 08814 274628